నర్సంపేట మండలం కమ్మపల్లి, దుగ్గొండిలో వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు చెన్నారావుపేట: పాపయ్యపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మట్టెవాడ: 29వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

మహాసభకు ఊరూవాడ కదలాలి

- అన్ని వర్గాల వారు అధిక సంఖ్యలో తరలిరావాలి
- బీఆర్ఎస్ నాయకుల పిలుపు
- ఊరారా సన్నాహక సమావేశాలు
- ఇంటింటా జోరుగా ప్రచారం

నర్సంపేట/దుగ్గొండి, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ మహాసభకు ఊరూవాడ దండులా కదలిరావాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామగ్రామాన శుక్రవారం సన్నాహక సమావేశాలు నిర్వహించి, ప్రచార వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అలాగే, ఇంటింటికి వెళ్లి సభకు తరలిరావాలని కోరారు. ఇందులో భాగంగా నర్సంపేట మండలంలోని గుంటూరుపల్లి, కమ్మపల్లి, దాసరిపల్లిలో బీఆర్ఎస్ మండల క్లస్టర్ ఇన్‌చార్జి, న్యాయవాది మోటూరి రవి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య, నాయకులు గుగులోత్ శ్రీను, కొంగర సుబ్బారావు, చుండు లక్ష్మయ్య, చిన్నపెల్లి పూర్ణచందర్, చుండు నవీన్, భీమినేని శ్రీకాంత్, అకిన పెల్లి రాజు, రోశయ్య, అనిల్ పాల్గొన్నారు. కమ్మపల్లిలో బీఆర్ఎస్ మండల క్లస్టర్ ఇన్‌చార్జి కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వల్గుబెల్లి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్గుబెల్లి విజయ-ప్రతాప్‌రెడ్డి ప్రచారం చేశారు. దాసరిపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. దుగ్గొండిలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కుసరాజు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జిలు కే శ్రీనివాస్‌రెడ్డి, శంకేశి కమాలకర్, నీలం పైడయ్య, ప్రశాంత్, కుమారస్వామి, రాజన్న, రవీందర్, తిరుపతి, స్వామి, కార్తీక్, మెహన్‌రావు పాల్గొన్నారు.

సభకు ఉప్పెనలా తరలిరావాలి

మట్టెవాడ: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు ఉప్పెనలా తరలిరావాలని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. వరంగల్ 29, 11వ డివిజన్‌లోని భద్రకాళి టెంపుల్, రామన్నపేట, బెస్త సంఘం, రఘునాథ్ కాలనీ, రంగంపేటలో శుక్రవారం మాజీ కార్పొరేటర్ వద్దిరాజు గణేశ్, డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్‌తో కలిసి దాస్యం ఇంటింటా ప్రచారం, బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా బొడ్రాయి వద్ద బీఆర్ఎస్ జెండాను వినయ్‌భాస్కర్ ఆవిష్కరించారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు పార్టీ శ్రేణులు, ఉద్యమకారులు, ప్రజలు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. చరిత్రలో నిలిచిపోయేలా ఈ సభ జరగనుందన్నారు. ప్రతి కార్యకర్తను సమన్వయం చేస్తూ సభకు తరలించాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వద్దిరాజు గణేశ్, పార్టీ 29 డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, ఎండీ షఫీ, రాచర్ల రాము, గట్టు చందు, తాళ్లపల్లి రమేశ్, పూజారి కుమారస్వామి, మాల్వరాజు, భీమరాజ్, బొమ్మకంటి క్రాంతి, తైసిన్ అక్బర్, ముజీబ్, జావిద్, మైదం కరుణాకర్, గొర్రె అరుణ్, బుస శేఖర్, సతీశ్, పూజారి సారంగపాణి, 11 డివిజన్ నుంచి మాల కుమ్మరి పరశురాములు, ప్రదీప్, అయేషా ఫాతిమా పాల్గొన్నారు.

సభను విజయవంతం చేద్దాం

చెన్నారావుపేట/కాశీబుగ్గ/గీసుగొండ: అందరం సమష్టిగా బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని పార్టీ చెన్నారావుపేట మండల బాధ్యుడు బాల్నె వెంకన్న పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పాపయ్యపేట, తిమ్మరాయిన్‌పహాడ్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నాయకులు జక్క అశోక్, అమ్మ రాజేశ్, బుర్ర సుదర్శన్‌గౌడ్, కొండవీటి ప్రదీప్, ములుక సాంబయ్య, గౌడ సంఘం నాయకులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. అలాగే, ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ మహాసభకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు, ముస్లింలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ వర్ధన్నపేట మైనార్టీ సెల్ నాయకుడు షేక్ ఆదాం అలీ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకుడు సుంకరి శివకుమార్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్‌లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. అలాగే, గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల, శాయంపేటలో పార్టీ యూత్ మండల ఆధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు యువకులు సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు నాగరాజు, రమేశ్, రాజయ్య, అజార్, లెనిన్, సంతోష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేడీఎం ఉప్పల శ్రీనివాస్

గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలి

కాశీబుగ్గ, ఏప్రిల్ 25: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన మిర్చిని గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని జేడీఎం ఉప్పల శ్రీనివాస్ వ్యాపారులను ఆదేశించారు. మార్కెట్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన చాంబర్ ప్రతినిధులతోపాటు మిర్చి సెక్షన్ వ్యాపారులతో కార్యదర్శి జి.రెడ్యా అధ్యక్షతన సమీక్షించారు. ఖమ్మం మార్కెట్‌లో పది రోజులుగా జెండా పాటకు నిర్ణయించిన ధర, వరంగల్ మార్కెట్ ధరకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని వ్యాపారులను జేడీఎం కోరినట్లు తెలిసింది. సమావేశంలో చాంబర్ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, ప్రకాశ్‌రావు, మిర్చి సెక్షన్ ప్రతినిధులు, అడ్డి సెక్షన్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరంలో పాల్గొన్న డాక్టర్ మోహన్‌రావు

'పేరిణి' వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 25: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పేరిణి నాట్య గురు శిష్య పరంపర-2 కార్యక్రమాన్ని వరంగల్ రామనాథపురి సెకండ్ బ్యాంకు కాలనీలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంజీఎం రిటైర్డ్ ఆర్ఎంవో డాక్టర్ బందెల మోహన్‌రావు, నాగార్జున విద్యా సంస్థల అధినేత ఆడెపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 45 రోజులపాటు జరగనున్న వేసవి శిక్షణ శిబిరం కళాకారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల పేరిణి అధ్యాపకురాలు చాతరాజు నవ్వజ, అకాడమీ అధ్యక్షురాలు మోతుకూరి చంద్రకళా రామకృష్ణ, నాట్యాచార్యులు గజ్జెల రంజిత్‌కుమార్, కళాకారులు బరాడి వజియ్, పేరిణి నాట్య యువ గురువులు పల్నాటి శ్రీజ, బండారి వైష్ణవి, తొడసం గురుదేవ్, తొడంగా సంతోష్, బండారి తేజస్విని పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పిన్నింటి ప్రకాశ్‌రావు

'కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కాపాడాలి'

కాశీబుగ్గ, ఏప్రిల్ 25: కబ్జాదారుల నుంచి కమ్యూనిటీ హాల్, శిశుమందిర్‌కు కేటాయించిన స్థలాన్ని కాపాడాలని 3వ డివిజన్‌లోని శ్రీరాఘవేంద్ర ఆర్‌టీసీ కాలనీ అధ్యక్షుడు పిన్నింటి ప్రకాష్‌రావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్థానికులతో కలిసి మాట్లాడారు. 3వ డివిజన్ పైడిపల్లి ప్రాంతంలో 1980లో సర్వే నంబర్ 1243, 262, 263లో ఏపీఎస్ఆర్టీసీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నెంబర్ 67/టీటీ ఏర్పడిందన్నారు. ఇందులో 83 ప్లాట్లు చేయగా, ప్రస్తుతం 50 మంది ఇండ్లు నిర్మించున్నట్లు తెలిపారు. అలాగే, కమ్యూనిటీ హాల్, శిశుమందిర్ కోసం 650 గజాల స్థలం కేటాయించగా, కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని కాపాడాలని కోరారు. సమావేశంలో సభ్యులు గణపతి రావు, మామిడిపల్లి చిరంజీవి, నర్సింగరావు, దిండిగాల కాంతారావు, రాములు, నిర్మల సుభద్రాదేవి, లక్ష్మి, లత, స్వరూప పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

దుగ్గొండి, ఏప్రిల్ 25: అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా సర్వే నిర్వహించాలని జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. చంద్రయ్యపల్లిలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనితీరును ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి 60 గజాల స్థలానికి కంటే తక్కువగా ఉండొద్దన్నారు. గతంలో బేస్‌మెంట్, పిల్లర్లు కట్టిన వారు అర్హులు కాదని, ప్రస్తుతం కొత్తగా ముగ్గులు పోసిన వారే అర్హుల జాబితాలో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి లెక్కల అరుంధతి, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రాజేశ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హరిబాబు

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ఖానాపురం, ఏప్రిల్ 25: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. ఖానాపురం సొసైటీ పరిధిలోని ఖానాపురం, బుధరావుపేట, మంగళవారిపేట, ధర్మారావుపేట, అశోక్‌నగర్, మనుబోతులగడ్డ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. వెంకటప్రసాదరావు, సొసైటీ సీఈవో ఆంజనేయులు, సిబ్బంది రాజు, వినయ్, ముస్తఫా, పల్నాటి శ్రీను పాల్గొన్నారు.

వడదెబ్బ బాధితులను ఆదుకోవాలి

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 25: వడదెబ్బకు గురై మృతి చెందిన నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియర్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాములు వెంకట్రాములు ఒక ప్రకటనలో కోరారు. ఉపాధిహామీ పనులు, వ్యవసాయ పనులు, చిన్నచిన్న వ్యాపారాలు, ఇతర కూలి పనులకు వెళ్లి ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురై పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని, వీరి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధిహామీ పనులకు ఉదయం 10 గంటల్లోపు, సాయంత్రం 4 గంటల తర్వాత పనులు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, నీడకోసం టెంట్ సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కోరారు.

అనుచిత పోస్టులు పెట్టిన నిందితుడి అరెస్ట్

వరంగల్‌చౌరస్తా, ఏప్రిల్ 25: సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపారు. బీజేవైఎం నాయకులు ఉగ్రదాడి మృతులకు నివాళులర్పిస్తూ కార్యక్రమం చేపట్టారు. దీన్ని ఉద్దేశించి సామాజిక మాధ్యమాల్లో బెదరింపులు, అసభ్యకర పోస్టులు చేసినందుకు బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో ఎల్‌బీనగర్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి శుక్రవారం పోలీసులు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

పర్వతగిరి, ఏప్రిల్ 25: వేసవిలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోమియో వైద్యురాలు ఎం.జ్యోత్స్నారాణి అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందించి సూచనలు చేశారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎం.శ్రీనివాస్, ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్లు మమత, రమాదేవి పాల్గొన్నారు.

సిగ్నల్స్ వద్ద గ్రీన్‌మ్యాట్ ఏర్పాటు

వరంగల్, ఏప్రిల్ 25: వరంగల్ మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జంక్షన్లలో వాహనదారుల కోసం గ్రీన్‌మ్యాట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ గుండు సుధారాణి తెలిపారు. హనుమకొండ అదాలత్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గ్రీన్‌మ్యాట్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. నగరంలోని సిగ్నల్ పాయింట్ల వద్ద నీడ తెరలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నగరంలో 4 బార్లకు నోటిఫికేషన్ జారీ

సుబేదారి, ఏప్రిల్ 3: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో రెన్యూవల్ కాని నాలుగు బార్లకు మళ్లీ లైసెన్స్‌లు జారీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ అర్బన్ జిల్లా ఎక్సైజ్ అధికారి కే చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. 21 ఏళ్లు నిండిన వ్యక్తి తన పేర ఎన్ని దరఖాస్తులైనా చేయవచ్చు, ప్రతి దరఖాస్తుకు రూ. లక్ష ఫీజు జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వరంగల్ అర్బన్ పేరుతో బ్యాంకులో డీడీ లేదా చలాన్ తీయాలని, డబ్బులు తిరిగి ఇవ్వరని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కార్యాలయంలోని జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయం, కాజీపేట దర్గా రోడ్డులోని ఎక్సైజ్‌శాఖ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ నాంపల్లి ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం మూడు చోట్ల ఎక్కడైనా అందజేయవచ్చని వివరించారు. ఈ నెల 29న కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారు 90 రోజుల్లో ఎక్సైజ్ శాఖకు బార్ టాక్స్ రూ. 11 లక్షలు చెల్లించాలని తెలిపారు. వివరాలకు 0870-2577502 లేదా 8712659019, 8712659022 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నర్సంపేట: ముత్తోజిపేట మసీదు వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

వరంగల్ టీఎన్జీవోస్ భవనంలో మృతులకు నివాళులర్పిస్తున్న అధ్యక్షుడు రాంకిషన్, ఉద్యోగులు

కాశీబుగ్గ: మార్కెట్‌లో ర్యాలీలో పాల్గొన్న వ్యాపారులు, వివిధ కార్మికులు, రైతులు

ఉగ్రదాడిపై జనాగ్రహం

- ముష్కరుల దుశ్చర్యను ఖండించిన ప్రజానీకం
- గ్రామాల్లో కొవ్వొత్తులతో ర్యాలీలు
- మసీదుల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి ముస్లింల నిరసన

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: నర్సంపేట, ఏప్రిల్ 25: జమ్ము కశ్మీర్ రాష్ట్రంలోని పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని జిల్లావాసులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం నిరసన ర్యాలీలు వెల్లువెత్తాయి. ముస్లింలు మసీదుల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో అంగడి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. గురిజాలలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ముత్తోజిపేటలో మసీదు కమిటీ ఆధ్వర్యంలో అమరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నెక్కొండ మండలం అలంకానిపేటలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలతో విధులు నిర్వర్తించి నిరసన తెలిపారు. ఖానాపురంలో ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి, ధర్మారావుపేటలో విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో యువకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దుగ్గొండిలో మహిళలు, యువజన సంఘాల సభ్యులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. రాయపర్తి, కొత్త రాయపర్తి లోని మసీదుల ఆవరణల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడంతోపాటు మండలకేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై శాంతియుత ర్యాలీ నిర్వహించారు. వర్ధన్నపేట జామ మసీదులో ప్రార్థనల అనంతరం కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి తీవ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంగెంలోని జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో మసీదు నుంచి అంబేద్కర్ కూడలి వరకు జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదులకు వ్యతిరేకంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. వరంగల్ టీఎన్జీవోస్ భవనంలో జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల బాధ్యులు తీవ్రవాదుల చేతుల్లో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులతోపాటు అడ్డి, ఖరీదు వ్యాపారులు, కార్మికులు, రైతులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించారు. కరీమాబాద్‌లోని ఓల్డ్ ఫర్నిచర్ సెల్లర్స్ అసోసియేషన్ సభ్యులు శాంతినగర్ ఆర్వోబీ జంక్షన్‌లో అధ్యక్షుడు మోహినొద్దీన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళులర్పించారు. ముస్లిం యూత్ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్‌చౌరస్తా నుంచి పోచమ్మమైదాన్ వరకు కొవ్వొత్తులు వెలిగించి శాంతి ర్యాలీ నిర్వహించారు. నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్ నుంచి తెలంగాణతల్లి విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ కొనసాగింది.

నెక్కొండలో కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కరీమాబాద్: ఉగ్రదాడి మృతులకు నివాళులర్పిస్తున్న ఓల్డ్ ఫర్నిచర్ సెల్లర్స్ అసోసియేషన్ సభ్యులు

కలెక్టరేట్‌లో రైతులతో సమావేశం

ఖిలావరంగల్, ఏప్రిల్ 25: గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేలో భూములు కోల్పోతున్న గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామ రైతులతో శుక్రవారం వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ సత్యశారద సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, గీసుగొండ తహసీల్దార్ రియాజొద్దీన్ పాల్గొన్నారు.

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతం

ఖిలావరంగల్, ఏప్రిల్ 25: హైదరాబాద్‌లోని మల్కాజిగిరి యశోద హాస్పిటల్‌లో అధునాతన వైద్య నైపుణ్యంతో హైరిస్క్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతంగా పూర్తి చేసినందుకు తమ వృత్తిపై గర్వంగా ఉందని కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ అరుణ్ పొన్న అన్నారు. శివనగర్‌లోని పల్లవి దవాఖానలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న హనుమకొండ జిల్లా కొత్తకొండకు చెందిన మంచాల వెంకటేశ్వర్లుకు మాల్కాజిగిరి యశోద హాస్పిటల్‌లో ఏడాదిన్నరకు పైగా అనేక సవాళ్లతో కూడిన శస్త్ర చికిత్స అందించామన్నారు. బాధితుడికి ఆయన భార్య పూజిత కిడ్నీ దానం చేయగా, ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతం చేసినట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సమ్మర్ స్పెషల్ ఆఫర్
★శ్రీ శైలి బ్యూటి పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.
NTW-15698

WANTED
★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619
NTW-6586

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రైలు కిందపడి రైతు ఆత్మహత్య

ఖిలావరంగల్, ఏప్రిల్ 25: రైలు కిందపడి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం రాత్రి తాళ్లపూసపల్లి, కేసముద్రం రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ కే భాస్కర్ కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోమటిపల్లి గ్రామం కాశీరాం తండాకు చెందిన రైతు బానోత్ రమేశ్(36), అతడి భార్యకు మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. జీవితంపై విరక్తి చెందిన అతడు తాళ్లపూసపల్లి, కేసముద్రం రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న బడితండా సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఎంజీఎం దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి రమేశ్ మృతదేహాన్ని అతడి తండ్రి భీమాకు అప్పగించినట్లు తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధురాలు..

రైలు కిందపడి వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం అర్ధరాత్రి వరంగల్ రైల్వేస్టేషన్ యార్డులో జరిగింది. జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ జీ గంగాధర్ కథనం ప్రకారం.. సుమారు 70 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తుతెలియని వృద్ధురాలు వరంగల్ రైల్వేస్టేషన్ యార్డులోని 377/41 మైలు రాయి వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు ఆకుపచ్చ రంగు డిజైన్ కలిగిన చీరె, పసుపు రంగు చీరె ధరించి ఉంది. వివరాలకు ఎంజీఎం మార్చురీలో సంప్రదించాలని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

వర్ధన్నపేట, ఏప్రిల్ 25: గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని ఇల్లంద బస్టాండ్ సమీపంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. శుక్రవారం ఉదయం గ్రామంలోని కాలనీకి చెందిన రడపాక కొమురమ్మ(70) జాతీయ రహదారి పక్క నుంచి నడుస్తున్నది. ఈ క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఆమెను దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది.

మలేరియా నియంత్రణలో భాగస్వామ్యం కావాలి

డీఎంహెచ్‌వో సాంబశివరావు

పోచమ్మమైదాన్/వర్ధన్నపేట/ఖానాపురం, ఏప్రిల్ 25: మలేరియా నియంత్రణకు వైద్య సిబ్బందితోపాటు ప్రజల భాగస్వామ్యం అవసరమని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు. ప్రప